# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్**



మధ్యాహ్న భోజనం రికార్డులను పరిశీలిస్తున్న డీటీ రఘునందన్

కడ్తాల్, డిసెంబర్ 27: ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్ అన్నారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన పెన్నులు, స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం బియ్యం నాణ్యతను, రికార్డులను పరిశీలించారు.

# అట్రాసిటీ కేసును ఉపసంహరించుకోవాలి

**గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రమణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ యాదగిరి, పలువురు కౌన్సిలర్లు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 27 : ఎమ్మెల్యేగా గెలిచిన మల్‌రెడ్డి రంగారెడ్డి పట్నంలో అరాచక రాజకీయాలను మానుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గాన్ని 14 సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని అన్నారు. అలాంటి నాయకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించటం సరైన పద్ధతి కాదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి మున్సిపల్‌లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వాటిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అప్పటి కలెక్టర్ అమయకుమార్, మాజీ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌లతో పాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలపై అట్రాసిటీ కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రోద్బలంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కేసులను ఉపసంహరించుకోవాలని, లేదంటే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అవినీతిపై విచారణ జరపాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు సుల్తాన్, బర్తాకి జగన్, మోహన్‌నాయక్, చంద్రయ్య, మాజీ కౌన్సిలర్ ఆకుల సురేశ్, బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు, నాయకులు కసరమోని మల్లేశ్, రాంబాబు, మైసయ్య, రవీందర్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సూర్యానాయక్

# కొడంగల్‌ను జిల్లాగా ప్రకటించాలి

బొంరాస్‌పేట, డిసెంబర్ 27 : వెనుకబడిన కొడంగల్‌ను జిల్లాగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బొంరాస్‌పేటలో విలేకరులతో మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంతో మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, ఇక్కడి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డికి కొడంగల్ ప్రజల సమస్యలు తెలుసు కాబట్టి కొడంగల్‌ను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌ను మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కలిపేకంటే జిల్లాగా ప్రకటిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సూర్యానాయక్ తెలిపారు. అదేవిధంగా 15 కోట్ల జనాభా ఉన్న లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని సీఎంను కోరారు. సమావేశంలో సుబ్యానాయక్, లక్ష్మణ్, రవినాయక్ పాల్గొన్నారు.

# రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

**రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు**



కేసులు పరిష్కరిస్తున్న రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 27: రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 144 కేసులు పరిష్కరించడంతో పాటు రూ. 2లక్షల 80వేల జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సైదులు, ఎస్సై విఠల్‌రెడ్డి, కోర్టు, పోలీసులు సిబ్బంది మల్లేష్, కవిత పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి శివారులో భారీచోరీ..

శంకర్‌పల్లి, డిసెంబర్ 27: శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలోని మోటార్ వైండింగ్ దుకాణంలో భారీచోరీ జరిగిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహాలింగాపురం గ్రామానికి చెందిన మహమూద్ మోటార్ వైండింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఎప్పటిలాగే పని ముగించుకుని దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం దుకాణాన్ని తెరవగా సామగ్రి చెల్లా చెదురై పడి ఉన్నది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా, క్రైం ఎస్ఐ సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. దొంగలు దుకాణం వెనక భాగం నుంచి రంధ్రం చేసి లోపలికి వచ్చి బోరు మోటర్లు, వైర్లు ఎత్తుకుని వెళ్లినట్లు గుర్తించారు. బాధితుడు తెలిపిన ప్రకారం సుమారు లక్ష రూపాయల వరకు సామగ్రి దొంగతనం జరిగినట్లు తెలిపారు. సీసీ కెమెరా హార్డ్ డిస్క్‌ను దొంగలు తీసుకెళ్లినట్లు వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి శోభానాదీశ్వర్‌రావు

# ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

తుర్కయాంజాల్, డిసెంబర్ 27 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని శ్రీరంగాపురం, సాయినాథ్‌కాలనీ, సుందరయ్యకాలనీ, ఆపిల్ వెంచర్, శ్రీనివాస్‌కాలనీ, లక్ష్మీనగర్, ఇందిరమ్మ కాలనీలకు వెళ్లే రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను కూల్చివేయాలని కోరుతూ కాలనీ వాసులు బుధవారం రాగన్నగూడ వార్డు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శోభానాదీశ్వర్‌రావు మాట్లాడుతూ సుమారు 7 కాలనీలకు వెళ్లే రోడ్డు మార్గంలో అడ్డుగా నిర్మించిన గోడను కూల్చివేసి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి భూమిని సర్వే చేసి పట్టాదారు భూమిని పట్టాదారుకి విడిచి ప్రజల సౌకర్యార్థం రోడ్డును పునరుద్ధరించాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రోడ్డుకు అడ్డుగా గోడ నిర్మాణం చేపట్టిన వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, పూర్తిస్థాయిలో సర్వే చేసి రోడ్డు నిర్మాణం చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కిషన్, భాస్కర్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి**



వికారాబాద్, డిసెంబర్ 27 : పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రమోషన్లు పొందిన జూనియర్ అసిస్టెంట్లు బుధవారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వీఆర్‌ఏలుగా పని చేసిన ఉద్యోగులను ఆయా శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా, ఇతర సిబ్బందిగా నియమించారు. జీతాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలను విడుదల చేయాలని కోరారు.



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

కడ్తాల్, డిసెంబర్ 27: ఎమ్మార్పీఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడిగా కంబాలపల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంత్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహా, నాయకులు ఎడ్ల మహేశ్, పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ట్రాక్టర్ చోరీ

శంకర్‌పల్లి, డిసెంబర్ 27: శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి చెందిన ట్రాక్టర్‌ని దొంగిలించిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ ఏర్వోళ్ల శాంతకుమార్ మున్సిపాలిటీ పని ముగించుకుని మున్సిపల్ పరిధిలోని ఎస్సీ హాస్టల్‌లో నిలిపాడు. బుధవారం ఉదయం 4 గంటల సమయంలో డ్రైవర్ మున్సిపల్ పని నిమిత్తం వాహనాన్ని పార్క్ చేసిన స్థలానికి చేరుకోగా అక్కడ వాహనం లేదు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి

ఆమనగల్లు, డిసెంబర్ 27 : మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి కొమ్ము కృష్ణమ్మ –రాములయ్య దంపతుల కనిష్ట పుత్రిక అశ్విని వివాహం గురువారం జరుగనున్నది. దీంతో గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి రూ.10,116 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో ఏ ఆడబిడ్డ వివాహం జరిగినా రూ.10, 116 అందజేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ పాల్గొన్నారు.

**GENERAL PUBLIC NOTICE**

I hereby informed to general public is that my client M/s Balaji pet pack engineering works, rept by its, Proprietor Mr. Balram yellappa Mandla S/o Yellappa Mandla, R/o H.No.2-148, Kalpataru Banglow, behind KBR, Function hall Narayanpet Road, Marikal Vg & Midl. Narayanpet Dist. TS, on coming to know the ownership and possession of my client property stated (supra), one M/s Adinath Beverages LLP, Ltd., liability partnership, ept by its designated partner, Mrs. Sridevi Nagireddy D/o Chenna Reddy Nagireddy, R/o Flat No.33026, Janapria Utopia Apartments. Hyderabad Attapur, RR.Dist. approached and entered into lease deed with my client for taking such property for a period of seven(7)yrs., by agreed to pay rent of Rs.1,40,000/-(Rupees one lakh forty thousand) PM and also agreed to deposit of Rs. 4,00,000/-(Rupees four lakh) towards interest free deposit returnable at the time of vacating premises by showing its original condition after cleared all the dues to my client who is lesser.

Above named lessee entered into leased deed, dt.29-4-2023 with my client commenced from 01-07-2023, but since onward, neither paid rent as agreed nor paid interest free advance of Rs. 4,00,000/- Instructions of lessee my client transferred Rs. 4,00,000/- to Divya electrical services, Pvt. Ltd, for purchasing of electrical high voltage transformer for use of lessee, but did not paid the same since last five months, since the date of commencement of lease deed lesse did not complacence of terms and conditions including locking period rent as fixed, that comes from 1-7-2023, that disclosed 5 months has already been completed from commencing leased deed but neither paid any rent nor advance to my client which comes to due of Rs.7,00,000/- (Rupees seven lakh) and locking period of 24months rent comes at Rs.33,60,000/- including, Rs. 4,00,000/- (Rupees four lakh) total due comes at Rs. 37,60,000/- (Rupees thirty seven lakh sixty thousand) which owe to my client by lessee, on which my client being a lessor requested and demanded on lesse on several times to clear the dues but did not response and deliberately dodged the same on one pretext or the other without any cause, which amounts to violation of terms and conditions admitted by lessee. On violating terms of lease deed by lessee my client being lesser issued lawyers notice, dt. 25-11-2023, the same has been served on lessee but neither chosen to reply nor paid due amount, on which rights of lessee seized and my client being lesser has got every rights to enter into any interested third party, on which lessee has no any sort of right or authority to come across the same. Hence this general public notice.

Date:27-12-2023
Place: Mahabubnagar

**NEELI NARSAPPA** Advocate.
H.No.7-2-2/5/A Parimalagiri.
Newpremnagar. Mahabubnagar.